అరెస్ట్ అయింది వీరే..

మాజీ మంత్రులు

హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, నిరంజన్ రెడ్డి, మహమూద్ అలీ

ఎమ్మెల్సీలు

శంభీర్‌పూర్ రాజు, తాతా మధు, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

ఎమ్మెల్యేలు

కౌశిక్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి,

మాజీ ఎమ్మెల్యేలు

మర్రి జనార్దన్‌రెడ్డి, జాజుల సురేందర్, శంకర్‌నాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి

మహిళా నేతలు

సుమిత్రా ఆనంద్, రజితారెడ్డి, సుశీలారెడ్డి

కార్పొరేషన్ మాజీ చైర్మన్లు

పల్లె రవికుమార్ గౌడ్, దేవీప్రసాద్, మెడె రాజీవ్‌సాగర్

ప్రజాప్రతినిధులు

తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి, మెదక్ డీసీసీబీ వైస్ చైర్మన్, పట్నం మాణిక్యం

కార్పొరేటర్లు

మెట్టుకుమార్ యాదవ్, దయాకర్ రెడ్డి వెల్మల

ఉస్మాన్‌నగర్ కౌన్సిలర్లు

రవీందర్‌రెడ్డి, కీర్తిలత, బొమ్మెర రామ్మూర్తి, తుంగబాలు, గజ్జెల నగేశ్,

బీఆర్‌ఎస్ నేతలు

ఒంటేరు ప్రతాప్‌రెడ్డి, ఏ రాకేశ్‌రెడ్డి, గెల్లు శ్రీనివాస్, కురువ విజయ్‌కుమార్, వై.సంతోష్‌రెడ్డి,ఎల్లారెడ్డి, అద్నాన్, చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్వీ నేత కార్తీక్, అరవింద్, నాగరాజు

80 ఏండ్ల వృద్ధుడిపైనా కేసు

▶ మొదటిపేజీ తరువాయి...

తరలించారు. కాగా నర్సంపేట రూరల్ మండల అధ్యక్షుడు 80 ఏండ్ల నామాల సత్యనారాయణతోపాటు పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, కొడారి రవి, పైసా ప్రవీణ్, దేవోజు సదానందం, పెరుమాండ్ల రవి, వెంకటేశ్వర్లు, మద్దెల సాంబయ్యపై కేసులు నమోదు చేశారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసినట్టు వీరిపై అభియోగం మోపుతూ కేసు నమోదైంది. కాగా, నామాల సత్యనారాయణ వృద్ధుడు అని చూడకుండా పోలీసులు కేసు నమోదు చేయడం గమనార్హం. ఆందోళనలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ బాధ్యులని పోలీసులు ప్రకటించారు.

కొండాపూర్‌లోని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసం వద్ద మాజీ మంత్రి హరీశ్‌రావును అదుపులోకి తీసుకొని వాహనంలో తరలిస్తున్న పోలీసులు

హరీశ్‌రావుతో పోలీసుల ఓవరాక్షన్

దురుసుగా మాట్లాడిన కానిస్టేబుల్ • రెక్కలు పట్టుకొని కారులోకి నెట్టి • హరీశ్‌రావు పట్ల పోలీసులు అమర్యాద

హైదరాబాద్, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ): ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటి వద్ద పోలీసుల హడావుడిని ప్రశ్నించిన మాజీ మంత్రి హరీశ్‌రావును అదుపులోకి తీసుకునే విషయంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. అక్కడ ఎలాంటి ఆందోళన జరగకున్నా, కార్యకర్తలు హడావుడి చేయకపోయినా.. పోలీసులు దూకుడుగా ప్రవర్తించారు. సాక్షాత్తూ ఓ కానిస్టేబుల్ హరీశ్‌రావు పట్ల దురుసుగా ప్రవర్తించాడు. 'చేసిన ఓవరాక్షన్ చాలు.. తమాషాలు చేస్తున్నారా? ఇప్పటి వరకు చేసింది చాలు. స్టేషన్‌కు నడవండి' అంటూ అమర్యాదగా ప్రవర్తించాడు. అలా అనడం మర్యాదకాదని చెప్పాల్సిన సీఐ సైతం వారించకుండా చూస్తుండిపోయారు. కానిస్టేబుల్ వైఖరిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఓ కానిస్టేబుల్‌గా మీరు అలా మాట్లాడొచ్చా? మాజీ మంత్రినైన నన్ను ఇప్పటివరకు చేసింది చాలని అంటారా? ఇదేం విధానం?' అంటూ ఆయన వైఖరిని తీవ్రంగా నిరసించారు. దీంతో పోలీసులకు హరీశ్‌రావుకు వాగ్వాదం చోటుచేసుకున్నది. ఈ క్రమంలో హరీశ్‌రావును పెడరెక్కలు పట్టి బలవంతంగా కారులోకి ఎక్కించే ప్రయత్నం చేశారు. అంతకు ముందు కౌశిక్ రెడ్డి ఇంటి నుంచి మాజీ మంత్రి అనే కనీస మర్యాద లేకుండా హరీశ్‌రావును రెక్కలు పట్టుకొని బలవంతంగా కిందికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో హరీశ్‌రావును వాహనంలోకి ఎక్కిస్తున్న క్రమంలో తననెందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పాలని హరీశ్‌రావు ప్రశ్నించారు. పోలీసుల దగ్గర సమాధానం లేక, బలవంతంగా హరీశ్‌రావును పోలీసు వ్యానులోకి నెట్టి, నేరుగా గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో సుమారు పది గంటల వరకు హరీశ్‌రావు గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లోనే ఉంచారు.

గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో మాజీమంత్రి హరీశ్‌రావును కలిసేందుకు వచ్చిన ఎమ్మెల్సీ కవిత, ఇతర నాయకులు

గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ ఎదుట మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

భగ్గుమన్న బీఆర్‌ఎస్ శ్రేణులు

గచ్చిబౌలి, బంజారాహిల్స్ స్టేషన్ల వద్ద ఆందోళన | హరీశ్, కౌశిక్‌ను విడుదల చేయాలని డిమాండ్ | తొలుత 30 మంది అరెస్టు.. సాయంత్రం లాఠీచార్జి

హైదరాబాద్, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ నేతల అరెస్టులపై పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. మాజీ మంత్రి హరీశ్‌రావును, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసి తీసుకెళ్లిన గచ్చిబౌలి, బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ల వద్ద బీఆర్‌ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఒంటేరు ప్రతాపరెడ్డి నేతృత్వంలో పలువురు బీఆర్‌ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. హరీశ్‌రావును, కౌశిక్‌రెడ్డిని తక్షణమే విడుదల చేయాలని నినాదాలు చేశారు. మధ్యాహ్నం ఆందోళన చేసిన 30 మందిని అరెస్టుచేసి కొల్లూర్ స్టేషన్‌కు తరలించగా, సాయంత్రం బీఆర్‌ఎస్ శ్రేణులపై లాఠీచార్జీతో చెదరగొట్టి అరెస్టుచేశారు. గచ్చిబౌలి స్టేషన్ నుంచి పల్లా, ఒంటేరు ప్రతాపరెడ్డిని నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బంజారాహిల్స్ స్టేషన్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్యేలు, నేతలు పరామర్శించారు. తలసాని శ్రీనివాస్‌యాదవ్, కేపీ వివేకానంద, డాక్టర్ సంజయ్‌తోపాటు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రావుల శ్రీధర్‌రెడ్డి తదితరులు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలు తెలుసుకున్నారు. వారిని లోనికి రానివ్వకుండా గేట్లు మూసి ఉంచడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో కాసేపటి తర్వాత లోనికి అనుమతించారు. అయితే కోర్టు సమయం మించిపోయినా కౌశిక్‌రెడ్డిని కోర్టులో ప్రవేశపెట్టకపోవడంపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో బంజారాహిల్స్ స్టేషన్‌లో ధర్నాకు దిగారు. తక్షణం ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని స్పష్టం చేశారు. ఈక్రమంలో పోలీసులు బీఆర్‌ఎస్ నేతలకు సర్దిచెప్పారు.

గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ వద్ద బీఆర్‌ఎస్ నాయకులను అరెస్ట్ చేసి తరలిస్తున్న పోలీసులు

అరెస్టుల్లో కాంగ్రెస్ మార్క్!

- కోర్టులో ప్రవేశపెట్టకుండా జాప్యం
- ఉద్దేశపూర్వకంగా వారాంతాల్లోనే అరెస్టులు
- కౌశిక్‌రెడ్డి అరెస్టులోనూ అదే తీరు

హైదరాబాద్, డిసెంబర్5 (నమస్తేతెలంగాణ): రాష్ట్రంలో ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ, ఇతర ప్రజాసంఘాల నేతల అరెస్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన మార్క్ చూపుతున్నది. నేతలను మానసికంగా ఒత్తిడికి గురిచేసేందుకే శుక్రవారం అరెస్టు చూపుతున్నారు. న్యాయస్థానాలకు శని, ఆదివారాలు సెలవులు ఉంటాయి. ఈ నేపథ్యంలో బెయిల్ రాకుండా అడ్డుకోవాలన్న కుట్రకోణం దాగి ఉన్నది. గతంలో అనేక మంది బీఆర్‌ఎస్ నేతలను అదుపులోకి తీసుకున్న సందర్భాల్లోనూ ఇదేవిధంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. శాంతిభద్రతలను సాకుగా చూపి అధికారి పార్టీ నాయకుల ఒత్తిడితోనే పోలీసులు నిర్బంధం విధిస్తున్నారు. కౌశిక్‌రెడ్డిని తాజాగా అరెస్టు చేసి కోర్టుకు తీసుకెళ్లకుండా బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గురువారం రాత్రి వరకు ఆయన అరెస్టును చూపలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన కౌశిక్‌రెడ్డి అరెస్టు విషయమై పోలీసులు స్పీకర్ అనుమతి తీసుకోకుండానే అదుపులోకి తీసుకున్నారు. బీఆర్‌ఎస్ నేతల డిమాండ్‌తో సాయంత్రం కౌశిక్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నట్టు స్పీకర్ కార్యాలయానికి సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. అధికార కాంగ్రెస్ పార్టీ పెద్దల సూచనలతోనే పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తున్నారని బీఆర్‌ఎస్ నాయకులు మండిపడుతున్నారు.

పోలీసులపై ప్రివిలేజ్ మోషన్!

నగరంలోని మూడు కమిషనరేట్ల పరిధిలోని పోలీస్ కమిషనర్లు, ఇతర అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై రాబోయే శాసనసభ సమావేశాల్లో సభాహక్కుల ఉల్లంఘన (ప్రివిలేజ్ మోషన్) నోటీసు ఇవ్వాలని బీఆర్‌ఎస్ యోచిస్తున్నది. నిబంధనలకు విరుద్ధంగా తమను అదుపులోకి తీసుకోవడం, దురుసుగా వ్యవహరించడం, అక్రమ కేసులు పెట్టడం వంటి చర్యలపై ప్రివిలేజ్ మోషన్ కింద నోటీసులు ఇవ్వాలని భావిస్తున్నట్టు సమాచారం.

ఫిర్యాదుదారుపైనే రాత్రికి రాత్రి కేసు

- నిందితుడిగా మార్చి నిర్బంధించిన పోలీసులు
- కౌశిక్‌రెడ్డి ఫిర్యాదుపై ఉలిక్కిపడిన ఉన్నతాధికారులు
- ఫిర్యాదుదారుడిపైనే కేసు నమోదు..
- ఫిర్యాదుపై మాత్రం ఎఫ్‌ఐఆర్ లేదు!

హైదరాబాద్, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ): పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన బాధితుడ్ని అరెస్టు చేసిన ఘనత తెలంగాణ పోలీసులకు దక్కింది. అసలు అంశాన్ని పక్కదారి పట్టించిన పోలీసులు, బాధితుడినే నిందితుడిని చేసి కటకటాల పాలు చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారంటూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిపై, ఇంటెలిజెన్స్ చీఫ్ మీద ఫిర్యాదు చేయడమే నేరమైంది. ఆ ఎమ్మెల్యే ఫిర్యాదు ఇచ్చేందుకు వస్తున్నడని తెలిసి ఏసీపీ స్టేషన్ నుంచి వెళ్లిపోగా, ఆ వెంటనే స్టేషన్ సీఐ రాఘవేంద్ర కూడా విధుల పేరిట బయటికి వెళ్లేందుకు ప్రయత్నించగా.. దీనిని ప్రశ్నించినందుకు ఆ ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకున్న పోలీసులు అర్ధరాత్రి వరకూ న్యాయమూర్తి ముందు హాజరుపర్చకుండా వేధించారు. ఓ ఎమ్మెల్యే ఏకంగా ముఖ్యమంత్రిపై, ఇంటెలిజెన్స్ విభాగం బాస్‌పై ఫిర్యాదు చేసేందుకు రావడం పోలీసులను ఇరుకున పెట్టింది. ఎక్కడ నేరుగా ఫిర్యాదు తీసుకుంటే.. ఎఫ్‌ఐఆర్ చేయాల్సి వస్తుందోనన్న భయంతో.. ప్రభుత్వ పెద్దలు, పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు స్టేషన్ విడిచి పోయారని విశ్వసనీయ సమాచారం. కౌశిక్‌రెడ్డితో వాగ్వాదం అనంతరం ఫిర్యాదు తీసుకున్న సీఐ రాఘవేంద్ర.. ఎఫ్‌ఐఆర్ మాత్రం నమోదుచేయలేదు. పైగా స్టేషన్‌కు వచ్చిన బాధితుడిపైనే తన విధులకు ఆటంకం కలిగించారని ఉల్టా కేసు పెట్టారు. ఈ క్రమంలో కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు చేసిన తీవ్రమైన అంశం పక్కదారి పట్టింది. బాధితుడిపై కేసు పెట్టి, అక్రమంగా అరెస్టు చేయడాన్ని రాష్ట్ర ప్రజానీకం మొత్తం గమనిస్తుండగా.. బీఆర్‌ఎస్ శ్రేణులు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తక్షణం కౌశిక్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి.. మాజీ మంత్రి హరీశ్‌రావుపై ఇదే ఫోన్ ట్యాపింగ్ ఆరోపణ చేస్తూ ఫిర్యాదు చేయగా.. గంట కూడా ఆలస్యం చేయకుండా, మాజీ మంత్రి నుంచి ఎలాంటి వివరణ తీసుకోకుండా ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. కౌశిక్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై రెండ్రోజులుగా తాత్సారం చేస్తున్నారు. పైగా బాధితుడినే బెదిరించి, లొంగతీసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

వెంటాడి.. వెంబడించి..

నార్సింగి వరకు 8 వాహనాల్లో అనుసరించిన పోలీసులు

హైదరాబాద్, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ): గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ నుంచి ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు నార్సింగి వెళ్లిన మాజీ మంత్రి హరీశ్‌రావు వాహనాన్ని పోలీసులు వెంబడించారు. ఎనిమిది వాహనాల్లో ఆయనను అనుసరించారు. వేడుక జరిగిన ప్రాంగణంలోనూ భారీగా మోహరించారు. పెద్దసంఖ్యలో పోలీసులు రావడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొన్నది. ఉదయం నుంచి గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లోనే ఉంచగా, ఆ తర్వాత కూడా వాహనాలు వెంబడించడాన్ని బీఆర్‌ఎస్ నాయకులు తప్పుబట్టారు.

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించిన బీఆర్‌ఎస్ నేతలను వారిస్తున్న పోలీస్

కరీంనగర్‌లోని ఎన్‌టీఆర్ చౌరస్తా వద్ద రాస్తారోకో చేస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్‌ఎస్ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో రాస్తారోకో చేస్తున్న వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

ఎమ్మెల్యేల అరెస్టుపై భగ్గుమన్న బీఆర్‌ఎస్

- రాష్ట్రవ్యాప్తంగా శ్రేణుల నిరసనలు
- సీఎం రేవంత్ దిష్టిబొమ్మల దహనం
- అరెస్టుపై ఖండన.. సర్కార్‌పై ఆగ్రహం

మెదక్ జిల్లా నర్సాపూర్‌లో రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు. పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

న్యూస్‌నెట్‌వర్క్, డిసెంబర్ 5 : కాంగ్రెస్ సర్కార్ తీరుపై బీఆర్‌ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. ఎమ్మెల్యేలు టీ హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. రాస్తారోకో చేసి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. గురువారం సాయంత్రం కరీంనగర్‌లోని ఎన్‌టీఆర్ చౌరస్తా వద్ద భారీ రాస్తారోకో నిర్వహించారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మేయర్ సునీల్‌రావు తదితరులు పాల్గొని సర్కార్ తీరుపై మండిపడ్డారు. తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీ కాలనీ వద్ద రాజీవ్ రహదారిపై బీఆర్‌ఎస్ నాయకులు ధర్నాకు దిగారు. వీణవంకలో సీఎం రేవంత్‌రెడ్డి బొమ్మను దహనం చేయగా.. పోలీసులు అడ్డుకొని మంటలను ఆర్పారు. ఇల్లంతకుంటలో బీఆర్‌ఎస్ నాయకులు నిరసనకు దిగారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. సిద్దిపేట పట్టణంలో హౌసింగ్ బోర్డు కమాన్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ సర్కారు తీరుపై మండిపడ్డారు. హుస్నాబాద్‌లోని అక్కన్నపేట చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించగా, కలెక్టర్ మనుచౌదరి, ఆర్డీవో రామ్మూర్తి వాహనాలు 20 నిమిషాలపాటు ట్రాఫిక్‌లో నిలిచిపోయాయి. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. సంగారెడ్డి కొత్త బస్టాండు వద్ద బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, ఇల్లెందు, దుమ్ముగూడెం, చర్ల మండల కేంద్రాల్లో ధర్నా, రాస్తారోకోలు నిర్వహించారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ధర్నాకు దిగారు. హనుమకొండ జిల్లా కేయూ మొదటి గేట్ వద్ద బీఆర్‌ఎస్వీ నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచి, సికింద్రాబాద్ (4106)
5-9-76, 2వ & 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, SBI అమరావతి LHO ఎదురుగా, ఛాపెల్ రోడ్,
గన్‌ఫౌండ్రి, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్: sbi.04106@sbi.co.in

అధీకృత అధికారి వివరాలు: పేరు: ఎం.బాబు, ఇ-మెయిల్: team6samb.sec@sbi.co.in., మొబైల్ నెం.: 83098 58480

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మంట్) రూల్స్ 2002, యొక్క రూల్ 8(6) నిబంధనలతో చదువుకోవాల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకము ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్లకు తనఖా పెట్టబడిన/ చార్జిచేయబడిన, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌చే లాంఛనప్రాయ స్వాధీనత చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు **రుణగ్రహీత: మెస్సర్స్ గోదావరి పాలిమర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న దీని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ చీకోటి వెంకటేశ్వరరావు మరియు (1) శ్రీ చీకోటి వెంకటేశ్వరరావు, తండ్రి: జనార్ధనరావు, (2) శ్రీ చీకోటి రమేష్ కుమార్, తండ్రి: జనార్ధనరావు, (3) శ్రీ చెకిల్ల రాజేంద్ర కుమార్, తండ్రి: చంద్రశేఖర్, (4) శ్రీమతి చీకోటి హారిక, తండ్రి: వెంకటేశ్వరరావు, (5) చీకోటి నాగేందర్, తండ్రి: రమేష్ కుమార్, డైరెక్టర్లు/ గ్యారంటర్ల** నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు **18.10.2024 నాటికి బకాయిపడిన రూ.41,53,29,630/- (నలభై ఒక్కు కోట్ల యాభై మూడు లక్షల ఇరవై తొమ్మిది వేల ఆరు వందల ముప్పై రూపాయలు మాత్రమే)** + వడ్డీ బకాయి + న్యాయపరమైన ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరా లను రాబట్టుకొనుటకు **06-01-2025**న 'ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే' స్థితిలో విక్రయించబడును.

స్థిరాస్తి వివరం, రిజర్వు ధర, చెల్లించవల్సిన ధరావతు, వేలం తేదీ & సమయం మరియు బిడ్ పెంపుదల మొత్తం దిగువ తెలుపబడినవి:

1. ఎస్ఆర్ఓ, ఉప్పల్ వద్ద రిజిస్టరైన 06.03.2000 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1864/2000 ద్వారా శ్రీ సి.రాజేంద్రకుమార్, తండ్రి: లేటు సి.జనార్దన్ రావు పేరిట ఉన్న మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కప్రా మునిసిపాలిటీ, చెర్లపల్లి గ్రామం, ఈసీ నగర్, ప్లాట్ నెం.415, సర్వే నెం.186/4 & 186/5 లో 494.71 చ॥గ॥ లేదా 413.64 చ॥మీ॥ల యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.400, **దక్షిణం:** పొరుగువారి భూమి, **తూర్పు:** 6మీ॥ రోడ్డు & 20'0" వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.551 & 552.

రిజర్వు ధర: రూ.2,22,61,000/- ధరావతు: రూ.22,26,100/- వేలం తేదీ: 06.01.2025, వేలం సమయం: ఉ.11.00 గం. నుండి సా. 4.00 గం. వరకు: బిడ్ పెంపుదల: రూ.2,00,000/-

2. ఎ) హైదరాబాద్, ఉప్పల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రిజిస్టరైన 13.05.1994 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.4060/1994 ద్వారా మెస్సర్స్ గోదావరి పాలిమర్స్ ప్రై. లి., పేరిట ఉన్న రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, జీహెచ్‌ఎంసి కప్రా సర్కిల్, ఐడిఏ చెర్లపల్లి, ఫేజ్-II, లేన్-6, సెక్టార్-1 వద్ద నున్న ప్లాట్ నెం.153/బి విస్తీర్ణం 1184.04 చ॥గ॥ లేదా 990 చ॥మీ॥ల ఫ్యాక్టరీ భూమి & భవనం. **సరిహద్దులు: ఉత్తరం:** 12మీ వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.153/E, **తూర్పు:** ప్లాట్ నెం.153/సి, **పడమర:** ప్లాట్ నెం.153/ఎ

బి) హైదరాబాద్, ఉప్పల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రిజిస్టరైన 25.03.1996 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1753/1996 ద్వారా మెస్సర్స్ గోదావరి పాలిమర్స్ ప్రై. లి., పేరిట ఉన్న రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, జీహెచ్‌ఎంసి కప్రా సర్కిల్, ఐడిఏ చెర్లపల్లి, ఫేజ్-II, లేన్-6, సెక్టార్-1 వద్ద నున్న ప్లాట్ నెం.153/E విస్తీర్ణం 1207.84 చ॥గ॥ లేదా 1009.90 చ॥మీ॥ల ఫ్యాక్టరీ భూమి & భవనం. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.153/బి, **దక్షిణం:** 13మీ వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.153/ఎఫ్, **పడమర:** ప్లాట్ నెం.153/డి.

సి) హైదరాబాద్, ఉప్పల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రిజిస్టరైన 18.11.2002 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.10433/2002 ద్వారా మెస్సర్స్ గోదావరి పాలిమర్స్ ప్రై. లి., పేరిట ఉన్న రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, జీహెచ్‌ఎంసి కప్రా సర్కిల్, ఐడిఏ చెర్లపల్లి, ఫేజ్-II, లేన్-6, సెక్టార్-1 వద్ద నున్న ప్లాట్ నెం.153/సి & 153/ఎఫ్ విస్తీర్ణం 2465 చ॥గ॥ లేదా 2060.52 చ॥మీ॥ల ఫ్యాక్టరీ భూమి & భవనం. **సరిహద్దులు: ఉత్తరం:** 12'మీ వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 12'మీ వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.152/ఎ & 152/బి, **పడమర:** ప్లాట్ నెం.153/బి & 153/E.

డి) మెస్సర్స్ గోదావరి పాలిమర్స్ ప్రై.లి., ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ల పేరున గల రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, జీహెచ్‌ఎంసి కప్రా సర్కిల్, ఐడిఏ చెర్లపల్లి, ఫేజ్-II, లేన్-6, సెక్టార్-1 వద్ద నున్న ప్లాట్ నెం.153/B,153/C,153/E & 153/F లోని ఫ్యాక్టరీ భూమి & భవనం నందు ప్లాంట్ & మెషనరీ.

రిజర్వు ధర: రూ.24,68,60,000/- ధరావతు: రూ.2,46,86,000/- వేలం తేదీ: 06.01.2025, వేలం సమయం: ఉ.11.00 గం. నుండి సా.4.00 గం. వరకు: బిడ్ పెంపుదల: రూ.5,00,000/-

1) తనిఖీ మరియు ఏవేని స్పష్టీకరణలు, అమ్మకపు ఇతర వివరాల కొరకు కాగోరు బిడ్డర్లు **అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్, హైదరాబాద్, మొబైల్ నెం.8309858480** పై మరియు ల్యాండ్‌లైన్ నెం.**040-23251902** పై సంప్రదించవచ్చును. బిడ్డర్లు ఇంకా బ్యాంక్ యొక్క ఆమోదించిన రిజల్యూషన్ ఏజెంట్ మెస్సర్స్ **శ్రీరామా అసోసియేట్స్**, మొబైల్ నెంలు **9440887967, 9866065687** మరియు ఈ-వేలమునకు ముందుగా బ్యాంక్ యొక్క సర్వీస్ ప్రొవైడర్ **M/s PSB Alliance** వెబ్ పోర్టల్ **https://ebkray.in/**, హెల్ప్ లైన్ +918291220220, ఈ-మెయిల్: **support.ebkray@psballiance.com** ను కూడా సంప్రదించవచ్చును.

2) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ **1.https://bank.sbi, www.sbi.co.in 2.https://ebkray.in/** లలో అందించిన లింక్‌లను చూడగలరు.

3) **గమనిక:** ఈ-వేలం దినపత్రిక ప్రకటన తేదీలోగా బకాయిలు పూర్తిగా తిరిగి చెల్లించకపోతే పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఈ-వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు ఋణం యొక్క ఋణగ్రహీత/హామీదారులకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.

4) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నిర్దేశించబడిన నియమాలు / షరతులకు లోబడి విక్రయం నిర్వహించబడుతుంది.

తేదీ: 19.10.2024, ప్రదేశం: హైదరాబాద్ — **అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**